ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5 హైదరాబాద్ నగర వార్తలు
సోమవారం 20 జనవరి 2025

ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 30.5 కనిష్ఠం 15.3

హైడ్రాలో నేడు ప్రజావాణి

హైదరాబాద్ సిటీ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5:30గంటల వరకు పౌరుల నుంచి ఫిర్యాదులు స్వీకరించనున్నారు. చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల కబ్జా, రహదారులు, నాలాల ఆక్రమణలకు సంబంధించిన అంశాలపై ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని కమిషనర్ ఏవీ రంగనాథ్ తెలిపారు.



బోనమెత్తిన కొమురవెల్లి

భక్తులతో కిక్కిరిసిన ఆలయ ప్రాంగణం 8

నగర స్విమ్మర్ మరో రికార్డు

- మాండ్వా జెట్ నుంచి ముంబై గేట్‌వే ఆఫ్ ఇండియా వరకు ఓపెన్ వాటర్ స్విమ్మింగ్
- కుమారుడితో కలిసి చరిత్ర సృష్టించిన గంధం క్వీని విక్టోరియా



8

పోలీసు సిబ్బందికి ఆటల పోటీలు

- నేడు హైదరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో ప్రారంభం

8



ఎమ్మెస్సీ విద్యార్థి ఆత్మహత్య

6

శివారు కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో పాలకమండలి పదవీ కాలం ఈ శనివారంతో ముగియనుంది. ఇంకో వారం రోజులే వారంతా ప్రజా ప్రతినిధులు.. ఆ తర్వాత మాజీలుగా మారనున్నారు. గణతంత్ర దినోత్సవానికి ముందే పదవీ కాలం పూర్తవనుండడంతో జెండావిష్కరణలో వారు అధికారికంగా హాజరుకాలేరు. అయితే, ఆయా మునిసిపాలిటీలు, కార్పొరేషన్లకు స్పెషలాఫీసర్‌ను నియమిస్తారా..., లేక ఇతర నిర్ణయాలేమైనా ప్రభుత్వం తీసుకోనుందా అనేది ఆసక్తికరంగా మారింది.



బడంగ్‌పేట్ మునిసిపల్ కార్యాలయం

ఔటర్ వరకు కొత్త కార్పొరేషన్లు !

25తో ముగియనున్న శివారు మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల గడువు

- ప్రత్యేకాధికారిని నియమించే అవకాశం..?
- ప్రస్తుతం బల్దియాలో విలీనానికి నో చాన్స్..?
- నూతన కార్పొరేషన్లపై గతంలోనే కసరత్తు మొదలు
- స్వీయ ఆర్థిక వనరులు, ప్రాంతాలు ప్రామాణికం
- విలీనంపై శివారు ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధుల అభ్యంతరం
- సర్కారు నిర్ణయంపై ఆసక్తి

హైదరాబాద్ సిటీ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఔటర్ వరకు ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, ఉపాధి కల్పన, స్థిరాస్తి రంగానికి ఊతమిచ్చేలా ప్రభుత్వం పలు అంశాలను పరిశీలిస్తోంది. ఔటర్ లోపల, ఆవల ఉన్న కొన్ని ప్రాంతాలను కలుపుతూ నూతన గ్రేటర్ కార్పొరేషన్ల ఏర్పాటుపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈనెల 25తో శివారు కార్పొరేషన్లు, మునిసిపాలిటీల్లో పాలక మండలి పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో మున్ముందు ఏం జరగనుందన్నది ఆసక్తికరంగా మారింది. ఔటర్ వరకు జీహెచ్ఎంసీ కాకుండా 20 మునిసిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లు ఉన్నాయి. ఐదున్నరేళ్ల క్రితం గత ప్రభుత్వం కొన్ని ప్రాంతాలను కలుపుతూ కొత్త మునిసిపాలిటీలు, అంతకుముందు ఉన్న మునిసిపాలిటీలను కార్పొరేషన్లుగా ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. అనంతరం ఎన్నికలు నిర్వహించగా.. 2020 జనవరి 26న పాలకమండలులు కొలువుదీరాయి. వారి పదవీకాలం శనివారంతో ముగియనుంది. దీంతో ఆయా మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల విషయంలో సర్కారు ఏ నిర్ణయం తీసుకుంటుందన్నది తేలాల్సి ఉంది.



మీర్‌పేట్ మునిసిపల్ కార్యాలయం

పురపాలక శాఖ కసరత్తు

ఔటర్ వరకు ప్రాంతాలను తెలంగాణ కోర్ అర్బన్ రీజియన్(టీసీయూఆర్)గా పేర్కొంటూ చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ, విపత్తుల నిర్వహణకు ప్రభుత్వం జూలై 19వ తేదీన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా) ఏర్పాటు చేసింది. ఔటర్ వరకు ప్రస్తుతం తక్కువ విస్తీర్ణంతో మునిసిపాలిటీలు, కార్పొరేషన్లు న్నాయి. కొన్ని గ్రామ పంచాయతీలూ

మిగతా 8వ పేజీలో..

ఇవీ వివరాలు..

ఔటర్ వరకు విస్తీర్ణం	2,000 చ.కి.మీలు
జీహెచ్ఎంసీ కాకుండా ఉన్న కార్పొరేషన్లు	7
మునిసిపాలిటీలు	20
ఇటీవల విలీనం చేసిన గ్రామ పంచాయతీలు	51
పంచాయతీలను విలీనం చేసుకున్న మునిసిపాలిటీలు	13

573 మంది ఏఆర్ సిబ్బందికి..
లా అండ్ ఆర్డర్ విధులు

- పోలీసింగ్, చట్టాలపై అవగాహనకు 3 వారాలు శిక్షణ ఇవ్వాలని సీపీ ఆదేశాలు



సమావేశంలో మాట్లాడుతున్న సిటీ సీపీ సీవీ ఆనంద్, హాజరైన ఏఆర్ కానిస్టేబుళ్లు

హైదరాబాద్ సిటీ, జనవరి 19(ఆంధ్రజ్యోతి): సీఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో పనిచేస్తున్న 573 మంది ఏఆర్ కానిస్టేబుళ్లకు సిటీ పోలీస్ కమిషనరేట్‌లోని లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, హెచ్ న్యూ ఎస్‌బీ వంటి విభాగాల్లో వినియోగించుకోవడానికి ప్రణాళికలు రూపొందించినట్లు నగర సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆదివారం జరిగిన ప్రత్యేక సమావేశంలో సీపీ మాట్లాడారు. నగరంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని పోలీసులకు సూచించారు. ఇటీవల 450 మంది సివిల్, 873 మంది ఏఆర్ కానిస్టేబుళ్లు శిక్షణ పూర్తి చేసుకున్నారన్నారు. వారిలో 200

మిగతా 8వ పేజీలో..



ఎల్ఎంఆర్సీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ

విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది..
అప్రమత్తంగా ఉండాలి

- ఎక్కడ, ఎలా ఉందో గుర్తించాలి
- సీఎండీ ముషారఫ్ ఫరూఖీ

హైదరాబాద్ సిటీ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఆపరేషన్ విభాగం అప్రమత్తంగా వ్యవహరించాలని టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ ఫరూఖీ అధికారులను ఆదేశించారు. విద్యుత్‌డిమాండ్ ఏ సబ్‌స్టేషన్ల పరిధిలో రికార్డుస్థాయిలో నమోదవుతుందో గుర్తిస్తూ ఆయా సర్కిళ్ల ఆపరేషన్ విభాగం ఇంజనీర్లను అప్రమత్తం చేయాలని ఎల్ఎంఆర్సీ అధికారులకు సూచించారు. ఖైరతాబాద్ టీజీఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో ఆదివారం విద్యుత్‌లోడ్ పర్యవేక్షణ, నియంత్రణ విభాగంను(లోడ్ మానిటరింగ్ అండ్ రిస్ట్రిక్షన్ సెంటర్) ఆయన పరిశీలించారు. సర్కిళ్లవారీగా నమోదవుతున్న విద్యుత్‌డిమాండ్ వివరాలు ఉన్నతాధికారులను

మిగతా 8వ పేజీలో..

చాపకింద నీరులా
డ్రగ్స్, గంజాయి

- నగరంలో తిష్టవేస్తూ విక్రయిస్తున్న స్మగ్లర్స్
- ఆటకట్టిస్తున్నా.. ఆగని అక్రమ రవాణా
- రెండు రోజుల్లో 10 మంది అరెస్టు



హోటల్ రూమ్‌లో ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడ్డ గంజాయి స్మగ్లర్స్

హైదరాబాద్ సిటీ, జనవరి 19(ఆంధ్రజ్యోతి): నగరాన్ని డ్రగ్స్ ఫ్రీ సిటీగా.. రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చాలని తెలంగాణ నార్కోటిక్ బ్యూరో, లా అండ్ ఆర్డర్, ఎక్సైజ్ పోలీసులు కృషి చేస్తున్నా కొందరు డ్రగ్స్, గంజాయిని నగరానికి చేరవేస్తున్నారు. నగరంలోని పలు ప్రాంతాలలో తిష్టవేస్తూ చాపకిందనీరులా విక్రయాలను కొనసాగిస్తున్నారు. పోలీసులు ప్రత్యేక టీమ్‌లుగా ఏర్పడి ఎక్కడికక్కడ అంతర్రాష్ట్ర స్మగ్లర్స్ ఆటకట్టించి కటకటాల్లోకి నెడుతున్నారు. అయినా ఎక్కడో ఒకచోట గంజాయి, డ్రగ్స్ విక్రయాలు జరుపుతూ.. నిందితులు పట్టుబడుతున్నారు. మరికొందరు పోలీసులకు చిక్కకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మాదకద్రవ్యాలను సరఫరా చేస్తూ.. గుట్టుగా విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇందుకు నగరంలోని లాడ్జిలు, హోటళ్లు, ప్రైవేట్ వసతి గృహాలను ఆవాసాలుగా వారు మార్చుకుంటున్నారు. తాజాగా పలు ప్రాంతాల్లో గుట్టుగా గంజాయి, హాష్ ఆయిల్‌ను విక్రయిస్తున్న 10మంది లోకల్, అంతర్రాష్ట్ర స్మగ్లర్స్‌ను ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 11.34 కిలోల గంజాయి, 14 గ్రాముల హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు.

కావలి అబ్బాయి.. మధ్యప్రదేశ్ అమ్మాయి

నెల్లూరు జిల్లా కావలికి చెందిన అబ్బాయి.. మధ్యప్రదేశ్‌కు చెందిన అమ్మాయి ఓ హోటల్ రూములో ఉంటూ గంజాయి వ్యాపారం చేస్తున్నారు. తక్కువ మొత్తంలో గంజాయిని దిగుమతి చేసుకొని, కస్టమర్స్‌కు విక్రయిస్తున్నారు. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు శనివారం ఇద్దరినీ అరెస్టు చేశారు. కావలికి చెందిన దేవేందుల రాజు, మధ్యప్రదేశ్‌కు చెందిన సంజనా మాంజాలు కలిసి కొద్ది రోజులుగా కొండాపూర్‌లోని హోటల్ రూములో ఉంటూ.. గంజాయి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఎట్టకేలకు ఎస్టీఎఫ్ పోలీసులకు పట్టుబడ్డారు. వీరి వద్ద నిల్వ ఉన్న 1.2 కేజీల గంజాయిని కూడా స్వాధీనం చేసుకున్నారు.

ఒడిశా నుంచి వచ్చి..

నగరంలో గంజాయికి డిమాండ్ ఎక్కువగా ఉందని తెలియడంతో ఒడిశాకు చెందిన వైద్యనాథ్ బిశ్వాల్ గుట్టుగా గంజాయిని నగరానికి తెచ్చి ఘట్‌కేసర్ ప్రాంతంలో విక్రయిస్తుండగా..

మిగతా 8వ పేజీలో..

ఐదేళ్లుగా గంజాయి సరఫరా

- అంతర్రాష్ట్ర స్మగ్లర్ అరెస్ట్

8

బైక్ అదుపుతప్పి.. డివైడర్‌ను ఢీకొని
ఇద్దరు యువకుల మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు

చంపాపేట, జనవరి 19(ఆంధ్రజ్యోతి): అతివేగం ఇద్దరి ప్రాణాలను బలిగొంది. మరొకరిని ఆస్పత్రిపాలు చేసింది. వేగంగా వెళ్తున్న బైక్ అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్న ఘటనలో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఈ ప్రమాదం చంపాపేట పరిధిలోని హఫీజ్‌బాబానగర్‌లో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. మిర్యాలగూడకు చెందిన సాయి అఖిల్(22), నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామానికి చెందిన పి.మధు(24), కె.శివకుమార్(20) ముగ్గురూ హైదరాబాద్‌లో క్యాటరింగ్ పని చేస్తున్నారు. వీరు ఆదివారం తెలవారుజామున పల్సర్ బైక్ (టీఎస్ 10ఈజడ్ 4946)పై టీకేఆర్ కమాన్ నుంచి చాంద్రాయణగుట్ట వైపు వేగంగా వెలుతుండగా హఫీజ్‌బాబానగర్‌లోని ప్రధాన రహదారిపై అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో బైక్ డ్రైవింగ్ చేస్తున్న సాయి అఖిల్, పి.మధు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. బైక్ వెనుక కూర్చున్న కె.శివకుమార్‌కు తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆరాంఘర్‌లోని శ్రీనివాస ఆసుపత్రికి తరలించారు. మృతుడు సాయి అఖిల్ తల్లి మానస ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లింగరాజు తెలిపారు.

భక్త జన జాతర



భక్తుల ఇలవేల్పు అయిన గాజులరామారం చిత్తారమ్మదేవి స్వర్ణోత్సవ జాతర అంగరంగ వైభవంగా జరుగుతోంది. ఎనిమిదిరోజుల పాటు నిర్వహించే జాతరలో భాగంగా ఆదివారం జరిగిన ప్రధాన ఘట్టంలో ప్రత్యేక పూజలు, భక్తుల బోనాలు, గంగిరెద్దుల విన్యాసాలు, శివసత్తుల నృత్యాలతో ఆలయప్రాంగణం హోరెత్తిపోయింది. జంటనగరాలు, తెలంగాణ జిల్లాల నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు అమ్మవారికి మొక్కులు తీర్చుకొన్నారు. భక్తుల కోలాహలంతో గాజులరామారం రోడ్డు కిక్కిరిసిపోయింది.

- షాపూర్‌నగర్, జనవరి 19(ఆంధ్రజ్యోతి)

SANKRANTI BLOCKBUSTER

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి
కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎస్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	

BLOCKBUSTER HUNTING

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎస్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	

BLOCKBUSTER PONGALUU

నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC CINEMAS **యాదగిరి 70ఎంఎం - సంతోష్‌నగర్**
Dolby atmos 4k laser projection with Luxary Seats

మల్లిఖార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్కైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్
టి.ఎస్.ఆర్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	

ఎమ్మెస్సీ విద్యార్థి ఆత్మహత్య


జస్వంత్ (ఫైల్)


ఉప్పల్, జనవరి 19(ఆంధ్రజ్యోతి): ఉరేసుకొని ఎమ్మెస్సీ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఉప్పల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రామంతాపూర్ పరిధిలోని వాసవీనగర్‌లో కుటుంబసభ్యులతో ఉంటున్న జస్వంత్(23) ఓయూలో ఎమ్మెస్సీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. శనివారం రాత్రి 10:30గంటలకు జస్వంత్ పడుకునేందుకు పెంట్‌హౌస్‌లోకి వెళ్లాడు. ఉదయం తమ్ముడు డోర్ కొట్టినా స్పందించకపోవడంతో తల్లిదండ్రులతో కలిసి డోర్ పగలగొట్టి చూశారు. బాత్రూంలో ఉరేసుకుని వేలాడుతూ కనిపించిన జస్వంత్‌ను కిందకుదించి ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తండ్రి నర్సింహులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	మంజీరామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
గలేరియా - పంజాగుట్ట	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	స్కైమాల్ - సనత్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సినీటౌన్ - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి	సినీమార్ట్ - ఆర్.సి.పురం	జె.పి.సినిమాస్ - చందానగర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	సినీ ప్లానెట్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఎం.పి మాల్ - కాచిగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	
జిఎస్ఎమ్ - మదీనగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	
నెక్లెస్ సత్య - కవాడిగూడ		

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | ఎ.ఎం.బి. - గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	నెక్లెస్ సత్య - కవాడిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	మంజీరామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
గలేరియా - పంజాగుట్ట	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	స్కైమాల్ - సనత్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సినీటౌన్ - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి	సినీమార్ట్ - ఆర్.సి.పురం	జె.పి.సినిమాస్ - చందానగర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	సినీ ప్లానెట్ - కొంపల్లి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఎం.పి మాల్ - కాచిగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	
జిఎస్ఎమ్ - మదీనగూడ		

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



ASIAN LAXMI KALA CINEPRIDE **లక్ష్మీకళ** సినీప్రైడ్ - మూసాపేట్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	నెక్లెస్ సత్య - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - చందానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినీటౌన్ - మియాపూర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్	మంజీరామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
గలేరియా - పంజాగుట్ట	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఐకాన్ - హైటెక్‌సిటీ	సినీమార్ట్ - ఆర్.సి.పురం	స్కైమాల్ - సనత్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సినీ ప్లానెట్ - కొంపల్లి	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
ఎం.పి మాల్ - కాచిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్	
జిఎస్ఎమ్ - మదీనగూడ		

ఎస్2 - వరంగల్	వేణుమాల్ - నిజామాబాద్	CN గెలాక్సీ - ఖమ్మం
శ్రీదేవి - హన్మకొండ	GHR కాంప్లెక్స్ - కోదాడ	శ్రీనివాస - నర్సాపూర్
శ్రీనివాస - కరీంనగర్	సినిమాస్ - ఆర్మూర్	భవాని 70 - కొత్తకోట
గీతా - నిజామాబాద్	తిరుమల - మహబూబ్‌నగర్	థార్ 70 - పాల్వంచ
SRI VIJAYA FILMS		మరియు మీ అభిమాన థియేటర్లలో


విశ్వకర్మమాతృ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ మధుసూదనాచారి

విశ్వకర్మ కార్పొరేషన్‌కు వెయ్యికోట్లు కేటాయించాలి

బర్కత్‌పుర, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం విశ్వకర్మ కార్పొరేషన్‌కు వెయ్యికోట్ల బడ్జెట్ కేటాయించి వెంటనే పాలకమండలిని ఏర్పాటు చేయాలని తెలంగాణ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృసంఘం గౌరవాధ్యక్షుడు లాలుకోట వెంకటాచారి, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వేములవాడ మదన్‌మోహన్, ప్రధానకార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు, కోశాధికారి రాగిఫణి రవీంద్రాచారి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో చేతివృత్తుల పరిరక్షణకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఆదివారం మాతృసంఘం రూపొందించిన 2025 సంవత్సరం క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఆవిష్కరించారని బషీర్‌బాగ్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో వెల్లడించారు. రాష్ట్రంలోని కమ్మరి, వడ్రంగి, శిల్పి, స్వర్ణకార, కంచర వృత్తిదారులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల్లో విశ్వబ్రాహ్మణులకు అన్ని రాజకీయ పార్టీలు సర్పంచి, ఎంపీటీసీ, జెడ్పీటీసీ టికెట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

25న దేశభక్తి పాటలు, కవితా నాట్య సంబరాలు

బర్కత్‌పుర, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 25న దేశ భక్తి పాటలు, కవితలు, నాట్య సంబరాలు నిర్వహిస్తున్నట్లు సర్వేజనా సుఖినో భవంతు సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ ఈఎస్ఎస్.నారాయణ మాస్టర్ తెలిపారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆదివారం బషీర్‌బాగ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ పోటీల్లో పాల్గొనే వారు ఈనెల 20వ తేదీలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. సాహిత్యం, కవితలు. మినీకథలు సంగీతం, కీర్తనలు, దేశ భక్తి గీతాలు, జానపద సినిమాపాటలు, కూచిపూడి, భరతనాట్యం, పేరిణినృత్యం, మిమిక్రీ, మ్యూజిక్, ఏకపాత్రాభినయం, కరాటే, కుంఫూ, మ్యుజికల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూనియర్, సీనియర్, సూపర్ సీనియర్ విభాగాలుగా విభజించి పోటీలను నిర్వహిస్తున్నామని చెప్పారు, తమ పేర్లను నమోదు చేసుకోవాల్సిన వారు 9652347207 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

7న 'లక్ష డప్పులు వెయ్యి గొంతులు'

రాజేంద్రనగర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఫిబ్రవరి 7న నగరంలో నిర్వహించనున్న లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమంలో మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలతోపాటు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు మద్దతు ఇచ్చే అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు క్యాసారం శంకర్‌రావు మాదిగ ఓ ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమాన్ని మాదిగ రిజర్వేషన్ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు మంద క్రిష్ణ మాదిగ నాయకత్వంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.

బలహీన వర్గాలకు సముచిత న్యాయం

కవాడిగూడ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ పదవులు ఇవ్వడం అభినందనీయమని ఉమ్మడి రాష్ట్ర సమాచార మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో 4 ఎమ్మెల్యే, ఒక ఎంపీ నియోజకవర్గాలకు పోటీ చేసేందుకు బలహీన వర్గాలకు అవకాశం కల్పించారని అన్నారు. ఆదివారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో యాదవ మేధావుల ఫోరం ఆధ్వర్యంలో పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ జి.ఎన్.శ్రీనివాస్‌యాదవ్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పారదర్శకత కలిగిన నాయకులను వివిధ హోదాలలో నియమిస్తూ వారికి సముచిత స్థానం కల్పించడంలో సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు సంఘం రెడ్డి, సుందర్‌రాజుయాదవ్, వెంకన్నయాదవ్, రవీంద్రనాథ్‌యాదవ్, మన్మోహన్‌యాదవ్, బద్రీనాథ్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.


బుద్వేల్ ఈదమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు

బుద్వేల్‌లో బోనాల ఉత్సవాలు

రాజేంద్రనగర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): బుద్వేల్ రజక బస్తీలో ఆదివారం బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ తర్వాత వచ్చే మొదటి ఆదివారం బోనాలఉత్సవాలు నిర్వహించడం బుద్వేల్ రజక బస్తీలో ఆనవాయితీ. అందులో భాగంగా నిర్వహించిన బోనాల ఉత్సవాలు, జాతరలో బుద్వేల్‌కు చెందిన వందలాది మంది మహిళలు, పురుషులు పాల్గొన్నారు. అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. బుద్వేల్ రజక సంఘం నాయకులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో స్థానిక నాయకులు పెండ్యాల శ్రీదర్, సాయిమల్లిక్, పెండ్యాల రేణుక, శివ, ప్రదీప్, పెండ్యాల వినోద్ కుమార్, రాజు, సన్నీరాజ్, సాయి కిరణ్ పాల్గొన్నారు.


ఈదమ్మ తల్లిని దర్శించుకున్న భక్తులు


సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

ఎస్సీ వర్గీకరణ అమలులో అధ్యాపకులు కీలక పాత్ర పోషించాలి

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

తార్నాక, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం ఫిబ్రవరి 7న తలపెట్టిన మాదిగ జాతి అంతిమ పోరాటంలో అధ్యాపకులు కీలకపాత్ర పోషించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల అమలు కోసం ఆదివారం ఓయూలోని ఈసీఈ ఆడిటోరియంలో మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాదిగ అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును తెలంగాణ ప్రభుత్వం అమలుచేయకుండా కాలయాపన చేయడం తగదని హితవు పలికారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకై ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో తలపెట్టిన 'వేల గొంతులు.. లక్ష డప్పుల' సాంస్కృతిక సమరానికి అధ్యాపకులు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న, నర్సింహ, చేబర్తి యాదగిరి, శ్రీపతి నర్సయ్య, చింతజాన్ విల్సన్, గట్టు మల్లయ్య, ఇస్మాయిల్, కత్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పనులు పూర్తయినా.. దారి తెరవరా?

చార్మినార్ జనవరి 19 (ఆంధ్రజ్యోతి): పనులు పూర్తయినా రహదారులను అందుబాటులోకి తీసుకురాకపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని టీడీపీ హైదరాబాద్ కన్వీనర్ నాగు నాగేష్ అన్నారు. చాంద్రాయణగుట్ట ఫుల్‌బాగ్ జీహెచ్‌ఎంసీ కార్యాలలయానికి వెళ్లే ప్రధాన రహదారి వద్ద మూడేళ్లుగా చేపట్టిన నాలా పనులు ఐదు నెలల క్రితం పూర్తయ్యాయి. గుర్రం చెరువు నుంచి సన్నీ గార్డెన్ ఫంక్షన్ ముందు నుంచి నల్లావాగులో కలిపేందుకు జీహెచ్‌ఎంసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన పనులు ఇటీవల పూర్తయ్యాయి. దాదాపుగా మూడేళ్ల నుంచి ఆ ప్రాంతంలో పనులు కొనసాగుతుండటంతో సోహేల్‌హోటల్ నుంచి బాలాపూర్‌కు వెళ్లే రహదారిని మూసివేశారు. దీంతో దాదాపుగా రెండు కిలోమీటర్లు తిరిగి వెళ్లాల్సి వస్తోంది. ప్రతిరోజూ ఒవైసీ చౌరస్తా నుంచి హాఫిజ్ బాబానగర్ గుండా వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. పనులు పూర్తయి ఐదు నెలలైనా అక్కడ ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించలేదు. రక్షపురం కాలనీ ప్రధాన రహదారిపై భూలక్ష్మి టెంపుల్ నుంచి సేంట్‌మేరీ స్కూల్ కమాన్ వరకు రోడ్డు వేశారు. కానీ పనిపూర్తై రెండు నెలలు అవుతున్నా మట్టి తొలగించలేదు. దీంతో రాత్రి సమయంలో వాహనదారులు ప్రమాదలకు గురవుతున్నారు. పనులు పూర్తయినా తాము చుట్టూ తిరిగివెళ్లాల్సిన పరిస్థితి ఏంటని వాహనదారులు, ఆయా ప్రాంతాల వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దక్షిణ మండలం జోనల్ కమిషనర్ ప్రతి రోజూ ఈ మార్గాల గుండానే రాకపోకలుసాగిస్తారు. ఇక్కడ ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ జామ్ అవుతున్నా ట్రాఫిక్ పోలీసులు సైతం పట్టించుకోవడం లేదు. ఈ విషయమై సంబంధిత అధికారులను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరగా స్పష్టతలేని సమాధానం ఇచ్చి మాట దాటవేశారు. ఇప్పటికైనా జీహెచ్‌ఎంసీ, కమిషనర్ మేయర్, ట్రాఫిక్ కమిషనర్, ఈ రహదారులను పరిశీలించి బారికేడ్లు, మట్టిని తొలగించాలని టీడీపీ హైదరాబాద్ కన్వీనర్ నాగు నాగేష్ డిమాండ్ చేశారు.


హఫీజ్ బాబానగర్ సన్నీ గార్డెన్ ఫంక్షన్ హాల్ వద్ద పనులు పూర్తి అయినా తొలగించని బారికేడ్లు

నటుడు నరేష్‌కు శోభన్‌బాబు సిల్వర్ క్రౌన్ ప్రదానం

రవీంద్రభారతి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): తెలుగు సినీచరిత్రలో శోభన్‌బాబు పేరు చిరస్మరణీయమని వక్తలు అభివర్ణించారు. రవీంద్రభారతిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సహకారంతో తెలంగాణ శోభన్‌బాబు సేవాసమితి, శృతిలయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శోభన్‌బాబు జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నటుడు నరేష్‌కు శోభన్‌బాబు సిల్వర్‌క్రౌన్ పురస్కారం ప్రదానం చేశారు. నరేష్ దంపతులను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ మధుసూదనాచారి హాజరై నరేష్‌ను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శోభన్‌బాబు పురస్కారాన్ని నరేష్‌కు అందజేయడం సముచిమైనదని అన్నారు. శోభన్‌బాబు చేసిన ప్రతి పాత్రకు న్యాయం చేశారని కొనియాడారు. నరేష్ కూడా తనదైన నటనతో తెలుగు ప్రేక్షకుల మనసులు గెలిచారని అన్నారు. నటి జయసుధ మాట్లాడుతూ శోభన్‌బాబును జయంతి వేడుకలు జరిపి స్మరించుకోవడం సంతోషకరమన్నారు. తెలుగు సినీ చరిత్ర మరువని పేరు శోభన్ బాబు అని అన్నారు. నరేష్‌కు శోభన్‌బాబు పురస్కారం ప్రదానం చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోలేటి దామోదరగుప్త, శ్రీనివాసరావు, బొక్కా భీమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు ప్రముఖ గాయని ఆమని నేతృత్వంలో రాజువయ్యా మహారాజువయ్యా పేరిట సంగీత విభావరి నిర్వహించారు. చక్కటి పాటలతో గాయనీగాయకులు ప్రేక్షకుల్ని అలరించారు.


నటుడు నరేష్ దంపతులను సత్కరిస్తున్న అతిథులు మధుసూదనాచారి, జయసుధ తదితరులు

రోజూ వ్యాయామం.. జీవితం ఆరోగ్యమయం

ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

రాజేంద్రనగర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): కేన్సర్ బారిన పడినవారు ధైర్యంతో చికిత్స చేయించుకుంటే తగ్గుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. ఎలాంటి వ్యాధులకైనా ధైర్యమే సగం బలమని ఆయన పేర్కొన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పద్మశాలీపురంలోని మార్కండేయ భవన్‌లో కిమ్స్ ఆసుపత్రి అంకాలజీ విభాగం అధిపతి మధు దేవరశెట్టి ఆధ్వర్యంలో ఆదివారం కేన్సర్‌పై అవగాహన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇటీవల చాలా మంది యువత మద్యం అధికంగా తాగుతున్నారి ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం, సిగరెట్లు తాగడం, గుట్కాలు తినడం లాంటి అలవాట్లు కేన్సర్‌కు దారితీసే ప్రమాదాలు ఉన్నాయని డాక్టర్లు చెబుతున్నారన్నారు. అయితే యువత డాక్టర్ల మాటలు పెడచెవిన పెడుతూ చెడు అలవాట్లకు బానిసలవుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వేళలలో వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలన్నారు. దీంతో ఆరోగ్యంగా జీవితాన్ని గడపొచ్చన్నారు. కిమ్స్ ఆస్పత్రి కేన్సర్ వైద్య నిపుణులు మధు దేవరశెట్టి మాట్లాడుతూ, సరైన అవగాహన లేకనే చాలామంది కేన్సర్ బారిన పడుతున్నారన్నారు. జీవనశైలిలో చిన్నచిన్న మార్పులు చేసుకోవడం ద్వారా కేన్సర్ దరిచేరకుండా చూసుకోవచ్చన్నారు.

హైదరాబాద్ నగరంలో ఎలాంటి కేన్సర్‌లనైనా తగ్గించే అధునాతన వైద్యం అందుబాటులో ఉందన్నారు. అనంతరం కిమ్స్ వైద్యులు ప్రజలకు కేన్సర్ స్ర్కీనింగ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ అన్వర్ అహ్మద్, డాక్టర్ కార్తీక్, నాయకులు ఎస్.దనుంజయ్, గంజి వెంకటేశ్, సరికొండ వెంకటేశ్, మసున వెంకటేశ్, టి.ప్రేంగౌడ్, కుమార్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్

మహిళల ఉపాధి శిక్షణకు మజ్లిస్ ప్రోత్సాహం

- కుట్టుమిషన్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ

హైదరాబాద్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవడం ద్వారా కుటుంబ ఆదాయాన్ని పెంచుకుని సాధికారత సాధించాలని చాంద్రాయణగుట్ట మజ్లిస్ శాసనసభ్యుడు అక్బరుద్దీన్‌ఒవైసీ అన్నారు. మారతున్న అవసరాలకు అనుగుణంగా ఆసక్తి ఉన్న వృత్తిపనుల్లో నైపుణ్యం పొందడానికి ప్రభుత్వంతోపాటు మజ్లిస్ పార్టీ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులునిర్వహిస్తూ ప్రోత్సాహం అందిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. బండ్లగూడ కెజీటూపీజీ ఫాతిమా ఒవైసీ ఎడ్యుకేషనల్ క్యాంపస్‌లో కుట్టుశిక్షణ పూర్తి చేసిన మహిళలకు సాలార్‌ఎమిల్లత్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఆయనఉచితంగా కుట్టుమిషన్‌లను పంపిణీచేశారు. అలాగే మెహందీ డిజైనింగ్, బ్యూటీషియన్, ఎంబ్రాయిడరీ, కంప్యూటర్ తదితర కోర్సులు పూర్తి చేసిన మహిళలకు కిట్స్, సర్టిఫికేట్స్ ప్రదానం చేశారు. సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధిసాధించాలనే లక్ష్యంతో మజ్లిస్ పనిచేస్తుందన్నారు. మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా మహిళలకు కుట్టుశిక్షణ కేంద్రాలే కాకుండా కంప్యూటర్ కోర్సులను నిర్వహిస్తూ ఉపాధి కోర్సులను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. శిక్షణ పూర్తిచేసిన మహిళలకు కిట్స్ పంపిణీ చేయడంతో పాటు సెట్విన్ తదితర సంస్థల సహకారంతో ప్లేస్‌మెంట్ అవకాశాలను కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు.


ఫాతిమా ఒవైసీ ఎడ్యుకేషనల్ క్యాంపస్‌లో మహిళలకు కుట్టుమిషన్‌లు పంపిణీ చేస్తున్న మజ్లిస్ ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌ఒవైసీ

రంజింపజేసిన యువ భువన విజయం రూపకం

రవీంద్రభారతి, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): చక్కటి పద్యాలాపనతో సంగీత సాహిత్యంతో ప్రదర్శించిన యువ భువన విజయం రూపకం ప్రేక్షకుల్ని రంజింపజేసింది. ఆదివారం తెలుగు వర్సిటీలోని ఆడిటోరియంలో శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం, చిమ్మపూడి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో యువ భువన విజయం నాటకాన్ని ప్రదర్శించారు. ఆంధ్ర కవితా పితామహుడు అల్లసాని పెద్దన కాలుకు విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయలు గండపెండేరం తొడిగే సన్నివేశాలతో కళాకారులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, విశ్రాంత ఐఏఎస్ డా.కేవీ.రమణాచారి, తెలుగు వర్సిటీ వీసీ వెలుదండ నిత్యానందరావు, సాహితీవేత్త డా.ఓలేటి పార్వతీశం, మరుమాముల దత్తాత్రేయశర్మ, ఉడయవర్లు తదితరులు హాజరై కళాకారులను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సురభివాణీదేవి మాట్లాడుతూ భువన విజయం నాటకం తెలుగు నాటకరంగంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించిందన్నారు. చక్కటి నటనతో కళాకారులు ఆకట్టుకున్నారని అన్నారు. డా.కేవీ.రమణాచారి మాట్లాడుతూ యువ భువనవిజయం నాటకాన్ని ప్రదర్శించడం అభినందనీయమన్నారు. కళాకారులు ఉత్సాహంగా నటించారని అభివర్ణించారు. కార్యక్రమంలో పలువురు రంగస్థల ప్రముఖులు పాల్గొన్నారు.


కళాకారులను సత్కరిస్తున్న అతిథులు రమణాచారి, సురభి వాణీదేవి తదితరులు

ఉడంగడ్డ రైల్వే బ్రిడ్జి పనులు పూర్తిచేయాలి : సీపీఎం

రాజేంద్రనగర్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): మైలార్‌దేవుపల్లి నుంచి శాస్త్రీపురం, వట్టెపల్లికి వెళ్లే దారిలో నిర్మిస్తున్న బ్రిడ్జి పనును త్వరగా పూర్తి చేయాలని సీపీఎం రాజేంద్రనగర్ మండల కార్యదర్శి జె.రుద్రకుమార్ డిమాండ్ చేశారు. పనుల కారణంగా రోడ్డును మూసివేయడంతో ఆ పరిసర బస్తీల ప్రజలు ప్రధాన రహదారికి రావాలంటే చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. ఆదివారం రైల్వే బ్రిడ్జి వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రకుమార్ మాట్లాడుతూ, ఉడంగడ్డ రైల్వే స్టేషన్ వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు నాలుగు సంవత్సరాలైనా పూర్తికాకపోవడం బాధాకరమన్నారు. పనుల ఆలస్యం కారణంగా మెయిన్‌రోడ్డుకు రావాలంటే నాలుగు నుంచి ఐదు కిలోమీటర్ల దూరం తిరగాల్సి వస్తుందన్నారు. ఈ విషయంలో హైదరాబాద్, చేవెళ్ల ఎంపీలు అసదుద్దీన్‌ఒవైసీ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్, మైలార్‌దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి చొరవ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సీపీఎం నాయకులు వెంకటయ్య, ఎన్.జంగయ్య, బచ్చలకూరస్వామి, ప్రజలు మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, భీమయ్య, చాంద్‌పాషా, ఇమ్రాన్, జహంగీర్ పాల్గొన్నారు.


ఉడంగడ్డ రైల్వే బ్రిడ్జి వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

మరిన్ని మెహిదీపట్నం జోన్ వార్తల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/zl8bzuwలో చదవండి.
Note: Andhrajyothi.com/editions/hyd/set-6 abids, mehadipatnam, charminarలో చూడగలరు.
నోట్: htpps://epaper.andhrajyothy.comలో లాగిన్ అయిన తరువాత క్యూఆర్‌కోడ్‌ని స్కాన్ చేయగలరు.


మంత్రి దామోదర రాజనర్సింహకు ఐఎన్‌టీయూసీ క్యాలెండర్‌ను అందజేస్తున్న శివకుమార్

ప్రైవేట్ ఆస్పత్రుల్లో హెల్త్‌కార్డులు పనిచేసేలా చర్యలు తీసుకోవాలి

చాంద్రాయణగుట్ట , జనవరి 19 (ఆంధ్రజ్యోతి): ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో రూపొందించిన 2025 సంవత్సర క్యాలెండర్‌ను ఆదివారం ఆ సంస్థ రాష్ట్ర కార్యదర్శి అడాల శివ కుమార్ ఆధ్వర్యంలో మంత్రి దామోదర రాజనర్సింహకు అందజేశారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో అన్ని వర్గాల హెల్త్ కార్డులు అనుమతించేలా చూడాలన్నారు. సమస్యలను సానుకూలంగా విన్న మంత్రి దామోదర రాజనర్సింహ సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.


మాట్లాడుతున్న హజ్ కమిటీ డైరెక్టర్ మొహ్మద్ లాయక్

హజ్ యాత్రికులు జాగ్రత్తలు పాటించాలి

చార్మినార్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఉన్న హజ్‌యాత్రికులు హజ్ సమయంలో ప్రతి రోజూ డాక్టర్లు, కుటుంబ సభ్యుల సలహాలు తీసుకోవాలని తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రోపాషా, హజ్‌కమిటీ డైరెక్టర్ మొహ్మద్ లాయక్ సూచించారు. ఆదివారం అలంఘీర్ మస్జీద్‌లో హజ్ యాత్రికుల కోసం ఏర్పాటు చేసిన హజ్ అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. హజ్ యాత్రకు వెళుతున్న వారు రోజూ తమ ఆరోగ్య సమస్యలపై డాక్టర్‌లు, కుటుంబ సభ్యుల సలహాలు తీసుకోవాలన్నారు. మౌలానా జాఫర్‌పాషా, ముజీబ్, హజ్ కమిటీ సీఈఓ, సూపరింటెండెంట్, 2 వేల మంది హజ్‌యాత్రికులు పాల్గొన్నారు.

- ఎంపీ ఆర్.కృష్ణయ్యకు సన్మానం



బీజేపీ ఎంపీ ఆర్.కృష్ణయ్యను ఆదివారం ఆయన నివాసంలో బీజేపీ ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి అనుగంటి రాజు, బీజేపీ మైనారిటీ మోర్చా మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరసత్‌అలీ బాకరి, బీజేపీ సీనియర్ నాయకుడు సయ్యద్ నజాఫ్ అలీ షౌకత్ కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. - (చార్మినార్ ఆంధ్రజ్యోతి)

క్వార్టర్స్‌లో నరసింహారెడ్డి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): హైదరాబాద్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో ఎన్.నరసింహారెడ్డి క్వార్టర్ ఫైనల్స్‌లోకి ప్రవేశించాడు. టెన్నిస్ కాంప్లెక్స్‌లో జరిగిన ఈ పోటీల్లో సింగిల్స్ 50ప్లస్ విభాగంలో నరసింహారెడ్డి 8-7తో సాయిగణేష్‌పై గెలుపొందాడు. ఇతర మ్యాచ్‌ల్లో చంద్రశేఖర్ రెడ్డి, సాంబశివా రెడ్డి, లగడపాటి శ్రీదర్ విజయం సాధించి, క్వార్టర్స్‌లో అడుగుపెట్టారు. పోటీల్లో వివిధ రాష్ట్రాలకు చెందిన సుమారు 220 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.


సర్వీస్ చేస్తున్న నరసింహారెడ్డి

శ్మశానవాటికల వద్ద డబ్బు డిమాండ్ : బీఆర్ఎస్

చార్మినార్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అధికారంలో వచ్చినప్పటి నుంచి పాత బస్తీలోని ముస్లింశ్మశాన వాటికల్లో ముతావల్లీలు పేదముస్లింల వద్ద అందినకాడికి దండుకుంటున్నారని బీఆర్ఎస్ పార్టీ చార్మినార్ నియోజకవర్గ ఇన్‌చార్జి సలాఉద్దీన్ లోది అన్నారు. పురాని హవేలిలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మీడియాతో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేద ముస్లింలు మృతి చెందితే ఖనం కోసం ప్రభుత్వం ఐదు వేలు చెలించ్చిందన్నారు. శ్మశానవాటికల్లో ఉచితంగా స్థలం కేటాయించేవారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి శ్మశానవాటికల్లో ముత వల్లీలు డబ్బు భారీగా డిమాండ్ చేస్తున్నారన్నారు. ఆదివారం ఓ వ్యక్తి మృతి చెందగా జూమెరత్ బజార్‌లోని దర్గాజహూర్ అలీషా ఖాద్రి శ్మశానవాటికలో ఖననం కోసం వెళ్లగా మూతవల్లి రూ.20వేలు డిమాండ్ చేశారన్నారు. తాను వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్‌తో మాట్లాడగా రూ.10 వేలు చెల్లించాలని ఆదేశించారన్నారు. ఓ పక్క కాంగ్రెస్ ప్రభుత్వం నాయకులు ముస్లిం శ్మశానవాటికల్లో ఉచితంగా స్థలం కేటాయిస్తున్నారని ప్రగల్బాలు పలుకుతున్నారని తప్ప క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం పేదలకు ముస్లింశ్మశాన వాటికల్లో ఉచితంగా స్థలంకేటాయించాలని లేనిచో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు.


సలాఉద్దీన్ లోది

బోనమెత్తిన కొమురవెల్లి

● పట్నంవారం భక్తజన ప్రభంజనం ● బోనాలు, పట్నాలతో మొక్కులు
● దేవ దేవుల నామస్మరణతో పులకించిన భక్తులు





ప్రత్యేక వేషధారణతో వస్తున్న భక్తులు

చేర్యాల, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): కోరమీసాల మల్లికార్జునస్వామికి కొమురవెల్లి బోనమెత్తింది. శివసత్తుల పూనకాలు, డిల్లెం, కల్లెం చప్పుళ్ల, పోతురాజుల విన్యాసాలు, ఒగ్గుల పూజలు, జగ్గుల మోతలు, డప్పుచప్పుళ్ల దరువులతో మల్లన్న ఆలయం హోరెత్తింది. జయహో కొమురవెల్లి మల్లన్న.. శరణు.. శరణు..అన్న జయజయధ్వానాలతో ప్రతిధ్వనించింది. కొమురవెల్లి మల్లికార్జునస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా పట్నం వారాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌కు చెందిన వేలాది మందిభక్తులు భారీగా తరలి వచ్చారు. దీంతో చెట్టు, చేమ, గుట్ట, గూడు ఎటుచూసినా నలు దిక్కులా భక్తజనంతో కిక్కిరిసి మల్లన్న నామస్మరణతో విజయా ఛలగుట్టలు మార్మోగాయి. శనివారం సాయంత్రం ధూళిదర్శనం చేసుకున్న భక్తులు ఆదివారం తెల్లవారుజామున మల్లన్న ఆలయ ప్రాంగణంలోని కోనేరులో పుణ్యస్నానమాచరించారు. మొక్కుబడులుగా తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తిప్రపత్తులతో బోనాలు తయారుచేసి నైవేద్యాన్ని నివేదించారు. బసచేసిన ప్రాంతంలో, ఆలయ గంగరేగుచెట్టు ప్రాంతంలో, ముఖమండపంలో మల్లన్నకు చిలుకపట్నం, నజరు, ముఖమండప పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారిని దర్శించుకుని చీర, సారెలతో ఒడిబియ్యాలు పోశారు. తమ కోరికలు తీర్చమని గంగరేగు చెట్టుకు ముడుపులు కట్టారు. సంతానం కలిగించాలంటూ మహిళలు వల్లుబండ వద్ద వరంపట్టారు.



బోనాలతో భక్తులు





కుటుంబసమేతంగా పట్నంవేసి మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు

'ఆంధ్రజ్యోతి' కథనంతో నీటి వసతి

భక్తులకు సక్రమంగా తాగునీటి వసతి కల్పించని విషయమై ఇటీవల ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి స్పందించారు. ఆలయ అధికారులతోపాటు మిషన్ భగీరథ అధికారులకు సూచనలు చేశారు. క్యూలో నిలబడిన వారికి వాటర్ బాటిళ్లు అందజేశారు. పరిసరాలలో నల్లాల ద్వారా నీటిని సరఫరా చేశారు.

క్యూలో గంటల తరబడి పడిగాపులు

భక్తులు అధిక సంఖ్యలో రావడంతో క్యూలు కిక్కిరిసిపోయాయి. గంటలతరబడి పడిగాపులు కాశారు. స్వామివారి దర్శనానికి సుమారు 3గంటల సమయం పట్టడంతో ఇబ్బందులకు గురయ్యారు. ఉచిత, శీఘ్ర, వీఐపీ దర్శన క్యూలైన్లలో భక్తులు రాక రాత్రి వరకు కొనసాగింది. హుస్నాబాద్ ఏసీపీ సతీశ్, చేర్యాల సీఐ ఎల్ శ్రీను ఆధ్వర్యంలో భారీబందోబస్తు చర్యలు తీసుకున్నారు.

ఎల్లమ్మ దేవతకు..

మల్లన్న దర్శనానంతరం స్వామివారి సహోదరి అయిన ఎల్లమ్మ దేవతకు బోనాలు నివేదించారు. బెల్లం పానకం, కల్లును నైవేద్యంగా సమర్పించి తమ పసుపు, కుంకుమలను చల్లంగా చూడమని వేడుకున్నారు.



దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

అంతర్జాతీయ స్విమ్మర్ మరో రికార్డు

● మాండ్వా జట్ నుంచి ముంబై గేట్‌వే ఆఫ్ ఇండియా వరకు ఓపెన్ వాటర్ స్విమ్మింగ్
● 17 కిలోమీటర్ల దూరం.. 7 గంటల ఒక నిమిషం వ్యవధిలో పూర్తి
● కుమారుడితో కలిసి చరిత్ర సృష్టించిన గంధం క్వీని విక్టోరియా



కుమారుడితో గంధం క్వీనీ విక్టోరియా

బర్కత్‌పుర. జనవరి 19 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన అంతర్జాతీయ స్విమ్మర్ గంధం క్వీని విక్టోరియా ఓపెన్ వాటర్ స్విమ్మింగ్‌లో సరికొత్త రికార్డు నెలకొల్పారు. డిగ్రీ చదువుతున్న తన కుమారుడు సీపెన్ కుమార్(20)తో కలిసి అరేబియా సముద్రంలోని మాండ్వా జట్ నుంచి ముంబై గేట్‌వే ఆఫ్ ఇండియా వరకు ఓపెన్ వాటర్ స్విమ్మింగ్ చేసి ఈ రికార్డును నెలకొల్పారు. తల్లి, కుమారుడు కలిసి ఓపెన్ వాటర్ స్విమ్మింగ్ చేయడం దేశంలోనే తొలిసారి. స్విమ్మింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, మహారాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ అనుమతితో ఆదివారం ఓపెన్ వాటర్ స్విమ్మింగ్ నిర్వహించారు. అరేబియా మహాసముద్రం మాండ్వా జెట్ వద్ద ఉదయం 7.36గంటలకు ఓపెన్ వాటర్ స్విమ్మింగ్ ప్రారంభించి మధ్యాహ్నం 2.37 గంటలకు ముంబైలోని గేట్‌వే ఆఫ్ ఇండియా చేరుకున్నారు. 17 కిలోమీటర్ల దూరాన్ని ఏడుగంటల ఒక నిమిషం వ్యవధిలో గమ్యస్థానం చేరుకున్నారు. మహారాష్ట్ర అమెచ్యూర్, అక్వాటిక్ అసోసియేషన్ అబ్జర్వర్ శైలేష్ సింగ్, పైలట్ గైడ్ సుబుద్ సులే పర్యవేక్షించారు. ఈ సందర్భంగా క్వీనీ విక్టోరియా మాట్లాడుతూ.. సప్త సముద్రాలను కుమారుడితో కలిసి ఈదడమే తన లక్ష్యమని, తాను సాధించిన ఈ రికార్డును నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్‌కు అంకితం చేస్తున్నట్లు చెప్పారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు

27 నుంచి టీడీసీఏ క్రికెట్ టోర్నీ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): రాష్ట్రంలోని యువ క్రీడాకారుల కోసం అండర్-17 టీ20 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం(టీడీసీఏ) అధ్యక్షుడు, శాట్ మాజీ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి వెల్లడించారు. ఆదివారం టోర్నీ పోస్టర్‌ను ప్రముఖ వైద్యుడు కత్తుల సతీష్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈనెల 27 నుంచి పోటీలు నిర్వహిస్తామని, ప్రతిభ కనబర్చిన క్రికెటర్లతో మూడు టీమ్‌లను తయారు చేసి, అమెరికా జాతీయ అండర్-17 జట్టుతో ఆడిస్తామని వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసే ప్రయత్నంలో భాగంగా ఈ టోర్నీ నిర్వహిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో రమణ మూర్తి, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టు మృతి



రమేష్ (ఫైల్)

అమీర్‌పేట, జనవరి 19(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో గాయపడిన జర్నలిస్టు చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. గుంటూరు జిల్లా నర్సరావుపేట మండలం, జొన్నలగడ్డకు చెందిన ఎ. రమేష్(57) యూసుఫ్‌గూడలో నివసిస్తూ విలేకరిగా పనిచేస్తున్నారు. ఈనెల 14వ తేదీన మేనల్లుడితో కలిసి డ్రైఫ్రూట్స్ కొనేందుకు బైక్‌పై ఎస్ఆర్‌నగర్ వెళ్తున్నారు. క్రిష్ ఇన్ హోటల్ వద్ద వెనుక నుంచి వేగంగా బైక్‌పై త్రిబుల్ రైడింగ్‌తో వస్తున్న యువకులు రమేష్ బైక్‌ను ఢీకొట్టారు. తలకు బలమైన గాయమై అపస్మారక స్థితిలో ఉన్న అతడిని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు. పోలీసులు సీసీ కెమెరా పుటేజీల ఆధారంగా ప్రమాదానికి కారకులైన యువకులను గుర్తించారు. వారికోసం గాలిస్తున్నారు.

పోలీసు సిబ్బందికి ఆటల పోటీలు

● నేడు హైదరాబాద్, రాచకొండ కమిషనరేట్లలో ప్రారంభం

హైదరాబాద్ సిటీ, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సిటీ, రాచకొండ కమిషనరేట్స్ పరిధిలో ఈనెల 20న యాన్యువల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నామని సీపీలు సీవీ ఆనంద్, సుధీర్‌బాబు తెలిపారు. విధి నిర్వహణలో విశ్రాంతి లేకుండా గడిపే పోలీస్ సిబ్బంది మానసిక ఉల్లాసం కోసం ప్రతీయేటా కమిషనరేట్లలో వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహిస్తుంటారు. గెలిచిన టీమ్‌లకు బహుమతులు అందజేస్తారు. సిటీ కమిషనరేట్‌లో గోషామహల్ స్టేడియంలో ప్రారంభమయ్యే స్పోర్ట్స్ మీట్‌కు సీపీ సీవీ ఆనంద్‌తో పాటు ఇండియన్ బ్యాడ్మింటన్ క్రీడాకారులు సైనానెహ్వాల్, పి.కశ్యప్ అతిథులుగా హాజరవుతున్నారు. ఎల్‌బీనగర్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో రాచకొండ కమిషనరేట్ స్పోర్ట్స్ మీట్ జరుగుతుందని అధికారులు తెలిపారు.

విద్యుత్ డిమాండ్ పెరుగుతోంది..

(5వ పేజీ తరువాయి)

అడిగి తెలుసుకున్నారు. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని విద్యుత్‌లోడ్ పర్యవేక్షణ, నియంత్రణ విభాగం 24గంటలు అప్రమత్తంగా ఉండాలని, ఏ సబ్‌స్టేషన్ల పరిధిలో అత్యధిక డిమాండ్ ఏ సమయంలో నమోదవుతుందనే అంశాలను గుర్తించి ఆయా సర్కిళ్ల ఆపరేషన్ వింగ్‌ను అప్రమత్తం చేయాలన్నారు. సీఎండీతో పాటు అపరేషన్స్ డైరెక్టర్ డా.నరసింహులు పాల్గొన్నారు.

సమ్మర్ డిమాండ్ పరిశీలనకు ఇన్‌చార్జిలుగా డైరెక్టర్లు, సీఈలు

సమ్మర్ విద్యుత్ డిమాండ్ నేపథ్యంలో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ(టీజీఎస్పీడీసీఎల్) సర్కిళ్ల వారీగా డైరెక్టర్లు, సీఈలను ఇన్‌చార్జీలుగా నియమించింది. దక్షిణ డిస్కంలో సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులు, డిమాండ్, లోడ్ సామర్థ్యంతోపాటు ఫీడర్ల వారీగా నమోదయ్యే విద్యుత్ డిమాండ్లను సర్కిళ్ల ఇన్‌చార్జిలు ప్రత్యక్షంగా పర్యవేక్షించనున్నారు.

సర్కిళ్ల వారీగా నియమించిన ఇన్‌చార్జిలు

సర్కిల్	ఇన్‌చార్జి
నాగర్‌కర్నూల్, రాజేంద్రనగర్	ఎన్.నర్సింహులు (ఆపరేషన్స్ డైరెక్టర్)
సంగారెడ్డి, మేడ్చల్	కె.నందకుమార్ (ప్రాజెక్ట్స్ డైరెక్టర్)
సిద్దిపేట, హబ్సిగూడ	సాయిబాబా (కమర్షియల్ డైరెక్టర్)
నల్లగొండ, సరూర్‌నగర్	భిక్షపతి (సీఈ- కమర్షియల్)
వికారాబాద్, హైదరాబాద్ సెంట్రల్	పి.ఆనంద్ (సీఈ-సీఅండ్ఎంఎం)
గద్వాల్	భాస్కర్ (సీఈ-హెచ్ఆర్‌డీ)
హైదరాబాద్‌సౌత్, సైబర్‌సిటీ	రంగనాథ్ రాయ్ (సీఈ-ఎనర్జీఆడిట్)
నారాయణపేట, బంజారాహిల్స్	ప్రభాకర్ (సీఈ-ఐపీసీ)
యాదాద్రి	చక్రపాణి (సీఈ-మెట్రోజోన్)
మహబూబ్‌నగర్, సికింద్రాబాద్	నర్సింహస్వామి (సీఈ-మాస్టర్‌ప్లాన్)
వనపర్తి	పాండ్యా (సీఈ- రంగారెడ్డిజోన్)
మెదక్	బాలస్వామి (సీఈ- రూరల్‌జోన్)
సూర్యాపేట	కామేష్ (సీఈ-మేడ్చల్ జోన్)

573 మంది ఏఆర్ సిబ్బందికి లా అండ్ ఆర్డర్ విధులు

(5వ పేజీ తరువాయి)

మంది వివిధ పోలీస్ స్టేషన్‌లలో కానిస్టేబుళ్లుగా, 100 మంది డ్రైవర్లుగా, మరికొంత మందిని 10 ప్లటూన్‌లకు అదనపు బలగాలుగా కేటాయించామన్నారు. ఏఆర్‌లో మిగిలిన 573 (పురుషులు-350, మహిళలు 223) మందిని సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వినియోగించనున్నట్లు తెలిపారు. అందులో భాగంగానే 71 లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్‌లకు 284మంది కానిస్టేబుళ్లను, ట్రాఫిక్ విభాగానికి 225మందిని, స్పెషల్ బ్రాంచిలో-25, టాస్క్‌ఫోర్స్‌కు-25, హెచ్ న్యూ-8, సైబర్ క్రైమ్-6 మందిని అటాచ్ చేస్తున్నట్లు సీపీ ప్రకటించారు. అందరూ బాధ్యతాయుతంగా పనిచేసి రోల్ మోడల్‌గా నిలవాలన్నారు.

మూడు వారాలు శిక్షణ

కొత్తగా లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్, ఇతర విభాగాల్లో విధులు నిర్వహించబోతున్న ఏఆర్ సిబ్బందికి 3 వారాలపాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సీపీ అధికారులను ఆదేశించారు. ప్రజలతో ఎలా మాట్లాడాలో నేర్పించడంతో పాటు.. పోలీసింగ్, చట్టాలపై, వివిధ విభాగాల పనితీరుపై అవగాహన కల్పించాలన్నారు. సివిల్ పోలీసుల కొరతను అధిగమించడానికే ఈ అటాచ్‌మెంట్స్ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కార్యక్రమంలో అడిషనల్ సీపీ విక్రమ్‌సింగ్ మాన్, జాయింట్ సీపీ అడ్మిన్ పరిమళ హనా నూతన్, కార్ హెచ్ క్వార్టర్స్ డీసీపీ రక్షితామూర్తి ఇతర అధికారులు పాల్గొన్నారు.



'లోహ్రి' సంబరాలు

జలవిహార్‌లో ఆదివారం నిర్వహించిన లోహ్రి పండగ సంబరాల్లో పంజాబీ సేవా సమితి సభ్యులు సందడి చేశారు. ఆటపాటలతో ఆనందంగా గడిపారు. - ఫొటో : ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటోగ్రాఫర్

ఐదేళ్లుగా గంజాయి సరఫరా

● అంతర్రాష్ట్ర స్మగ్లర్ అరెస్ట్
● 62 కిలోల సరుకు స్వాధీనం





వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ, స్వాధీనం చేసుకున్న గంజాయి

సైదాబాద్, జనవరి 19 (ఆంధ్రజ్యోతి): అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్‌ను ఈస్ట్‌జోన్ టాస్క్‌ఫోర్స్, చాదర్‌ఘాట్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి నుంచి రూ. 15.50 లక్షల విలువ చేసే 62 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. సైదాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సౌత్ ఈస్ట్‌జోన్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ వివరాలు వెల్లడించారు.
మధ్యప్రదేశ్ రాష్ట్రం సిరొంజా ప్రాంతానికి చెందిన రాజు జాట్(35) అలియాస్ రాజు రామగుండంలో నివసిస్తూ ఐస్‌క్రీం వ్యాపారం నిర్వహిస్తున్నాడు. ఒడిశా రాష్ట్రం, మల్కాన్‌గిరి చిత్రకొండకు చెందిన సుభాష్ అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి పలు రాష్ట్రాల్లో కస్టమర్లకు సరఫరా చేస్తుంటాడు.
మహారాష్ట్ర చంద్రపూర్‌కు చెందిన పురుషోత్తం ఆర్డర్ మేరకు ఒడిశా వెళ్లి సుభాష్ వద్ద 62 కిలోల ఎండు గంజాయి కొనుగోలు చేసి ఈనెల 11న రామగుండం చేరుకున్నాడు. శనివారం సాయంత్రం ప్రైవేటు బస్సులో నగరానికి వచ్చాడు. కాచిగూడ రైల్వే స్టేషన్‌కు వెళ్లేందుకు మల్లక్‌పేట నల్లగొండ చౌరస్తాలో గంజాయి బ్యాగులతో ఆటో ఎక్కేందుకు ప్రయత్నిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని రాజును అదుపులోకి తీసుకుని గంజాయి, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. రాజు ఐదేళ్లుగా వినియోగదారులకు గంజాయి సరఫరా చేస్తున్నాడని, అతడిపై 2021లో వైజాగ్ అనంతగిరి, పాల్వంచలో రెండు కేసులు నమోదయ్యాయని, మరో ఇద్దరు నిందితులు సుభాష్, పురుషోత్తం పరారీలో ఉన్నారని డీసీపీ తెలిపారు. సమావేశంలో టాస్క్‌ఫోర్స్ అదనపు డిప్యూటీ కమిషనర్ అందె శ్రీనివాస్‌రావు, సౌత్ ఈస్ట్ అదనపు డిప్యూటీ కమిషనర్ టి.స్వామి, మలక్‌పేట ఏసీపీ శ్యాంసుందర్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సైదాబాబు, చాదర్‌ఘాట్ ఇన్‌స్పెక్టర్ రాజు పాల్గొన్నారు.

చాపకింద నీరులా డ్రగ్స్, గంజాయి

(5వ పేజీ తరువాయి)

ఎక్సైజ్ ఎస్టీఎఫ్ సిబ్బంది ఆదివారం మాటువేసి పట్టుకున్నారు. అతడి వద్ద 4 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.

- ఓయూ ఆర్ట్స్ కాలేజీ వద్ద విద్యార్థులకు గంజాయి విక్రయించడానికి ప్రయత్నించగా.. సమాచారం అందుకున్న ఎక్సైజ్ పోలీసులు ఆదివారం నిఘా పెట్టి నిందితుడిని పట్టుకున్నారు. అతడి వద్ద 1.30 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.
- మేడ్చల్ సమీపంలో ఒడిశా ప్రాంతానికి చెందిన వ్యక్తి గంజాయి అమ్ముతుండగా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్సైజ్ పోలీసులు పట్టుకొని, అతడి నుంచి 0.549 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు.
- మాదాపూర్ సిద్ది వినాయకనగర్‌లో ఆదివారం సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌లకు, ఐటీ ఉద్యోగులకు గంజాయి, హష్ ఆయిల్ విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి 830 గ్రాముల గంజాయితో పాటు.. 14గ్రాముల హష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాసభ్యులు గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ, మాదాపూర్ ప్రాంతాల్లో ఐటీ ఉద్యోగులను టార్గెట్ చేసి గంజాయి విక్రయిస్తున్నట్లు తేలింది.
- గంజాయి విక్రయాలు జరుగుతున్నాయనే సమాచారం మేరకు ఎక్సైజ్ ఎస్టీఎఫ్ పోలీసులు ధూల్‌పేటలో దాడులు నిర్వహించారు. ధూల్‌పేట జాలి హనుమాన్ టెంపుల్ సమీపంలో రాఖీబాయి అనే మహిళ గంజాయి అమ్ముతుండగా ఎస్టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. ఆమె నుంచి 1.25 కిలోల గంజాయి స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. ఈ కేసుతో సంబంధం ఉన్న రమేష్‌సింగ్ అనే వ్యక్తిపై కూడా కేసు నమోదు చేశారు.
- ఆసిఫ్‌నగర్ గోల్కొండ ప్రాంతంలో ఎస్టీఎఫ్ బృందం సభ్యులు దాడులు జరిపి 1.2 కిలోల గంజాయి పట్టుకున్నారు. ఈ కేసులో సయ్యద్ గౌస్, మహమ్మద్ షాబుద్దీన్‌లను అరెస్టు చేశారు. వారికి సహకరించిన మరో ఇద్దరిపై కేసు నమోదు చేశారు.

బిహార్ నుంచి గంజాయి చాక్లెట్స్

బిహార్ నుంచి అక్రమంగా దిగుమతి చేసిన గంజాయి చాక్లెట్స్‌ను.. పాన్‌షాపు మాటున విక్రయిస్తున్న యువకుడిని ఇటీవల ఎక్సైజ్ ఎస్టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. అతడి నుంచి 85 ప్యాకెట్లను సీజ్ చేశారు. బిహార్ దర్బంగ ప్రాంతానికి చెందిన చున్‌చున్ ఉపేందర్ మండల్ బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి మేడ్చల్ సమీపంలోని తూంకుంటలో పాన్‌మసాలా దుకాణం నిర్వహిస్తున్నాడు. బిహార్‌లో తక్కువ ధరకు దొరికే చిన్న చిన్న గంజాయి చాక్లెట్స్‌ను అక్రమంగా నగరానికి తీసుకొచ్చి విక్రయిస్తూ విద్యార్థులను, గంజాయి బ్యాచ్ పోకిరీలకు అలవాటు చేస్తున్నాడు. మొత్తం 85 ప్యాకెట్లలో ఉన్న 3,400 గంజాయి చాక్లెట్స్‌ను సీజ్ చేశారు.

హెరాయిన్ విక్రయం

పశ్చిమబెంగాల్‌కు చెందిన జమాల్ మోమిన్ బతుకుదెరువుకోసం నగరానికి వచ్చి మొగల్‌పురా పరిధిలో ఉంటూ మేస్త్రీ పనిచేస్తూ సంపాదన సరిపోక బ్రౌన్ హెరాయిన్‌ను విక్రయించి సొమ్ము చేసుకుంటున్నాడు. బెంగాల్ నుంచి హెరాయిన్‌ను తీసుకొచ్చి మీర్‌చౌక్ ప్రాంతానికి చెందిన స్నేహితుడు షేక్ షాబాజ్‌తో కలిసి అవసరమైన కస్టమర్స్‌కు విక్రయిస్తున్నాడు. నిఘా పెట్టిన సౌత్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, మొగల్‌పురా పోలీసులతో కలిసి వారితోపాటు వినియోగదారుడిని అరెస్టు చేశారు. వారి నుంచి 50గ్రాముల బ్రౌన్ హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

ఎండీఎంఏ డ్రగ్స్..

బాలాపూర్ ప్రాంతానికి చెందిన షేక్ అమీర్ అలియాస్ వసీంఖాన్ అలియాస్ హబీబ్ డ్రగ్స్‌కు బానిస కావడంతోపాటు డ్రగ్స్ సప్లయర్‌గా మారాడు. ముంబైకి చెందిన మహ్మద్ సలీం అబ్దుల్ అహ్మద్ షేక్ ద్వారా గ్రాము ఎండీఎంఏ డ్రగ్‌ను రూ. 3వేల చొప్పున కొనుగోలు చేసి రూ. 8వేలకు విక్రయించి సొమ్ము చేసుకునేవాడు. నాంపల్లి పోలీసులతో కలిసి సంయుక్తంగా దాడిచేసిన టీజీ న్యాబ్ బృందం స్మగ్లర్ అమీర్‌ను పట్టుకున్నారు. అతడి నుంచి సుమారు రూ.25లక్షల విలువైన 320 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

నుమాయిష్‌లో సందర్శకుల సందడి



నుమాయిష్‌కు ఆదివారం సందర్శకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కుటుంబ సభ్యులతో కలిసి స్టాళ్లను పరిశీలిస్తూ, తమకు కావలసిన వస్తువులు కొనుగోలు చేసి సందడిగా గడిపారు.

ఔటర్ వరకు కొత్త కార్పొరేషన్లు..!

(5వ పేజీ తరువాయి)

ఉండేవి. దీంతో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధికి ఆస్కారం లేకుండా పోతున్నదని భావించిన సర్కారు మెగా కార్పొరేషన్ల ఏర్పాటును పరిశీలిస్తోంది. మూడు లేదా నాలుగు కార్పొరేషన్లు ఏర్పాటు చేసే అవకాశముందనే సంకేతాలు అధికార వర్గాల నుంచి వెలువడుతున్నాయి. నార్సింగ్, శంషాబాద్ వంటి మునిసిపాల్టీల్లోని ప్రాంతాలు ఔటర్ ఆవల కూడా ఉన్నాయి. దీంతో ఆ ఏరియాలు కూడా మెగా కార్పొరేషన్ల పరిధిలో ఉండే అవకాశముందని తెలుస్తోంది.

జిల్లాల వారీగానా? పార్లమెంట్ నియోజకవర్గాలా?

ప్రస్తుతం జీహెచ్ఎంసీ 650 చ.కి.మీల విస్తీర్ణంలో ఉంది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్- మల్కాజ్‌గిరి, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని ప్రాంతాలు గ్రేటర్‌లో ఉన్నాయి. కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు తెరపైకి వచ్చిన నేపథ్యంలో వాటి నైసర్గిక స్వరూపంపై భిన్న ప్రచారాలు జరుగుతున్నాయి. ఔటర్ వరకు ఏరియాలను నాలుగు కార్పొరేషన్లుగా ఏర్పాటుచేస్తామని గతంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. అయితే, ప్రభుత్వం ఈ విషయంలో తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. జిల్లాల పరిధిని కార్పొరేషన్‌గా ఏర్పాటు చేయాలా? ఇతర అంశాల ప్రాతిపదికనా? అన్నది అధికారులు పరిశీలిస్తున్నట్టు సమాచారం. అదే సమయంలో పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలు ఒకే కార్పొరేషన్‌లో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు ఓ అధికారి తెలిపారు. దీంతో పాలనాపరమైన ఇబ్బందులు ఉండవన్నది వారి అభిప్రాయం. ప్రాంతాల వారీగా ఆర్థిక, సామాజిక అంశాలనూ పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలిసింది. పాలనా సౌలభ్యం స్వీయ ఆదాయ వనరులు, వసతులు ఎలా ఉన్నా యన్నది కార్పొరేషన్ల ఏర్పాటులో ప్రామాణికంగా మారుతుందని చెబుతున్నారు.

ఏడాది తర్వాతే..

ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా ఔటర్ లోపల, బయట ఉన్న గడువు ముగిసిన 51 గ్రామ పంచాయతీలను సమీపంలోని 13 మునిసిపాల్టీల్లో విలీనం చేసినట్టు, గడువు ముగియనున్న మునిసిపాల్టీలు, కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేసే అవకాశం లేదు. జీహెచ్ఎంసీకి ప్రత్యేక చట్టం ఉన్న దృష్ట్యా.. విలీన నిర్ణయం తీసుకుంటే ప్రస్తుత పాలకమండలి ఆమోదం అవసరమని ఓ అధికారి చెప్పారు. కాంగ్రెస్‌కు గ్రేటర్ కౌన్సిల్‌లో పూర్తి మెజార్టీ లేని దృష్ట్యా.. ఇప్పుడు విలీన అంశం తెరపైకి రాదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయా కార్పొరేషన్లు, మునిసిపాల్టీలకు ప్రత్యేక అధికారిని నియమించే అవకాశముందని పురపాలకశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. జీహెచ్ఎంసీ పాలకమండలి గడువు వచ్చే ఏడాది ఫిబ్రవరి 10 వరకు ఉంది. ఆ తరువాతే కొత్త కార్పొరేషన్ల ఏర్పాటుకు అడుగులు పడే అవకాశముంది. ఆ లోపు కసరత్తు పూర్తి చేయాలని భావిస్తున్నారు. శివార్లలోని కార్పొరేషన్లు, మునిసిపాల్టీలను కలుపుతూ మెగా కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనపై స్థానిక ప్రజాప్రతినిధులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. కార్పొరేషన్ల ఏర్పాటుపై ప్రభుత్వానికి పూర్తి అధికారాలున్న దృష్ట్యా.. న్యాయపరమైన ఇబ్బందులూ ఉండవని సీనియర్ అధికారొకరు తెలిపారు. పౌరసేవలు, రాజకీయ అంశాలను పరిగణనలోకి తీసుకొని జీహెచ్ఎంసీని యథాతథంగా కొనసాగిస్తూ.. డివిజన్ల పునర్విభజన చేసే అవకాశమూ ఉందన్న ప్రచారం తాజాగా తెరపైకి వచ్చింది.